ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.12.24 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు 7 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించనున్నారు.
2. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగం పై రెండు రోజుల చర్చను లోక్ సభ ఈరోజు ప్రారంభించనుంది.
3. 15వ భారత్, యుఏఈ సంయుక్త సంఘం సమావేశానికి రెండు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులు న్యూ ఢిల్లీ లో ఈ రోజు సహాధ్యక్షత వహిస్తారు.
4. భారత గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను కైవసం చేసుకున్నారు.

------------------------------

**PM - PYAYAGRAJ**

ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు **7 వేల కోట్ల రూపాయల** విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఈరోజు ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్‌లు, శాశ్వత ఘాట్‌లు, రివర్‌ఫ్రంట్ రోడ్లు నిర్మిస్తారు. ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల అనుసంధానాన్ని పెంచేందుకు ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, శుద్ధి చేయని మురుగునీరు గంగలోకి ప్రవహించకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులను కూడా మోదీ ప్రారంభించనున్నారు. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర సంగమం వద్ద పూజా చేసి దర్శనంతో మోదీ పర్యటన ప్రారంభమవుతుంది. చారిత్రాత్మక అక్షయ వట వృక్షం వద్ద మోదీ పూజలు చేస్తారు. అనంతరం హనుమాన్ మందిరం, సరస్వతి కూప్‌లను సందర్శిస్తారు. 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న కుంభమేళా సన్నాహాలను ప్రదర్శించే మహాకుంభ్ ఎగ్జిబిషన్ ను కూడా మోదీ సందర్శిస్తారు. ఈ పర్యటనలో మహాకుంభ మేళా సమయంలో సందర్శకులకు సౌలభ్యం కల్పించేందుకు రూపొందించిన సహాయక్ చాట్ బోట్ ను కూడా మోదీ ఆవిష్కరిస్తారు.

**NSD**

----------------------------

**LOK SABHA - CONSTITUTION**

రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగం పై రెండు రోజుల చర్చను లోక్ సభ ఈరోజు ప్రారంభించనుంది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన 75వ వార్షికోత్సవం పై ప్రత్యేక చర్చ ఉంటుంది. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఈ చర్చలు ప్రారంభమవుతాయి. లోక్ సభలో రక్షణ మంత్రి

రాజనాథ్ సింగ్ రాజ్యాంగంపై చర్చను ప్రారంభిస్తారు. రేపు లోక్ సభలో రాజ్యాంగంపై రెండు రోజుల చర్చకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు. రెండు రోజుల చర్చకు ముందు ప్రధానమంత్రి మోదీ వ్యూహాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపి నడ్డా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు పార్లమెంట్లోని తన కార్యాలయంలో అమిత్ షా నిర్వహించిన సమావేశానకి వాణిజ్య శాఖ మంత్రి పీష్ కోయల్, JP nadda, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి kiren rijiju, సీనియర్ బిజెపి మంత్రులు హాజరయ్యారు.

కాగా డిసెంబర్ 16 ,17 వ తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగపై చర్చ జరగనుండగా మంగళవారం రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీనిపై సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. పార్లమెంట్ సీతాకల సమావేశంలో రాజ్యాంగం పై కీలక చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం రాజ్యాంగంపై డిసెంబర్ 13,14 వ తేదీల్లో ,లోక్ సభలో డిసెంబర్ 16 ,17 వ తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగం పై చర్చకు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అంగీకరించింది. నవంబర్ 26, 1949 న, భారత రాజ్యాంగ సభ అధికారికంగా రాజ్యాంగాన్ని ఆమోదించగా, 1950 జనవరి 26, రాజ్యాంగం అమలుతో సార్వభౌమ ప్రజాస్వామ్య భారతదేశం ఏర్పడింది. 1949లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా 2015లో మోదీ ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా (సంవిధాన్ దివస్) అధికారికంగా ప్రకటించింది.

**NSD**

--------------------------------

**CONGRESS - DELHI FIRST LIST**

త్వరలో జరగనున్న ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు 21 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. బద్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి సందీప్ దీక్షిత్ పోటీ చేయగా బల్లిమారన్ స్థానం నుంచి హరూన్ యూసుఫ్, వజీర్‌పూర్ నుంచి రాగిణి నాయక్, పోటీ చేస్తారు.సీలంపూర్ నుంచి అబ్దుల్ రెహ్మాన్, సదర్ బజార్ శాసనసభ నియోజకవర్గం నుంచి అనిల్ భరద్వాజ్ లా పేర్లను పార్టీ ప్రకటించింది.

**NSD**

----------------------------

**SMART INDIA HACKATHON**

దేశవ్యాప్తంగా నిర్వహించిన స్మార్ట్ ఇండియా hackathon, పోటీలో IIT ఖరగ్పూర్ కు చెందిన ఐదు బృందాలు సాఫ్ట్ వేర్ ఎడిషన్ లో విజయం సాధించాయి. కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకంద మజుందర్ వర్చువల్ మాధ్యమం ద్వారా విజేతల పేర్లను ప్రకటించారు. ప్రతి ఒక్క విజేతకు లక్ష రూపాయల నగదు బహుమతి అందజేశారు. దేశవ్యాప్తంగా 17 బృందాలు విజేతలుగా ఎంపికయ్యా . స్మార్ట్ ఇండియా hackathon 2024 రెండవ రోజు గ్రాండ్ ఫినాలే లో సాఫ్ట్ వేర్ ఎడిషన్ లో 35 బృందాలు పాల్గొన్నాయి. 36 గంటల పాటు జరిగిన ఈ పోటీలో తమ తమ బృందాలకు ఇచ్చిన సమస్యలకు అభ్యర్థులు పరిష్కారాలు కనుగొన్నారు. ఈ smart india hacathon ద్వారా కనుగొన్న పరిష్కారాలు సుస్థిర

అభివృద్ధికి దోహదపడతాయని ఐఐటి ఖరగ్పూర్ డిప్యూటీ డైరెక్టర్ రింకు బెనర్జీ తెలిపారు.

**NSD**

----------------------

**DIVYA KALA MELA**

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత విభాగం నిన్న న్యూఢిల్లీలో ఇండియా గేట్ వద్ద 22వ దివ్య కళా మేళాను ప్రారంభించింది. దివ్యాంగుల ప్రతిభ, సృజనాత్మకత, ఔత్సాహిక పరిశ్రామికవేత్త స్ఫూర్తి ,కళలను ప్రదర్శించేందుకు ఈ మేళా దోహదపడుతుంది. ఈ మేళాలో 100 మందికి పైగా కళాకారులు తమ ఉత్పత్తులను నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఈ మేళాను సామాజిక న్యాయం సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగుల ఆర్థిక సాధికారతకు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దివ్య కళామేళ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు. దివ్యాంగుల కళాకారులు, ఔత్సాహిక పరిశ్రామిక వేత్తలు ఈ మేళా ద్వారా 14 కోట్ల రూపాయలు ఆర్జించినట్లు కుమార్ తెలిపారు. ఈ విషయంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దివ్యాంగుల సాధికారతకు పథకాల ద్వారా ప్రభుత్వం రుణాలను అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**NSD**

-----------------------------

**INDIA-UAE MEETING**

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, యుఏఈ విదేశాంగ మంత్రి **Sheikh Abdullah bin Zayed bin Sultan Al Nahyan** ఈరోజు న్యూఢిల్లీలోని 15వ భారత యూఏఈ సంయుక్త సంఘం సమావేశానికి సహ అధ్యక్షత వహిస్తారు. కాగా నిన్న న్యూఢిల్లీలో జరిగిన నాలుగవ భారత్, యుఏఈ వ్యూహాత్మక చర్చల్లో ఇరువురు నాయకులు పాల్గొన్నారు. నాయకత్వ మార్గదర్శకాన్ని వాస్తవానికి తీసుకురావడంలో వ్యూహాత్మక చర్చలు కీలక వేదికగా నిలుస్తాయని సామాజిక మాధ్యమ పోస్ట్ లో జయశంకర్ పేర్కొన్నారు. వివిధ రంగాలు, పరస్పర ఆసక్తి గల అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిపినట్లు జయశంకర్ తెలిపారు. భారత్, UAE దేశాల మధ్య  సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని ఎక్స్ వేదికగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**NEW CHESS WORLD CHAMPIONSHIP**

భారత గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ప్రపంచంలోనే అత్యంత  చిన్న వయస్కుడైన చెస్ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌లో జరిగిన FIDE ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో 14వ మ్యాచ్‌లో చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను కైవసం చేసుకున్నారు. దీంతో

అత్యంత చిన్న వయసులో చెస్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న వ్యక్తిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్ 6.5 పాయింట్లు సాధించగా, భారత్‌కు చెందిన 18 ఏళ్ల గుకేష్ 7.5 పాయింట్లు సాధించారు.మొత్తం 14 మ్యాచ్‌ల్లో, గుకేశ్ మూడింటిలో గెలుపొందగా, డింగ్ రెండింట్లో విజయం సాధించారు. మిగిలిన తొమ్మిది మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. గతంలో 22 ఏళ్ల వయసులో గ్యారీ కాస్పరోవ్ పేరిట ఉన్న రికార్డును గుకేశ్ బద్దలు కొట్టాడు. నాలుగు సార్లు టైటిల్‌ను గెలుచుకున్న విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారతదేశం నుండి గుకేశ్ రెండవ ప్రపంచ ఛాంపియన్. విశ్వనాథన్ ఆనంద్ గూకేష్ సాధించిన ఘనతను అభినందించారు.

**NSD**

--------------------------

**GUKESH WISHES - PREZ VP PM**

ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ టైటిల్ సాధించిన దొమ్మరాజు గుకేష్ కు రాష్ట్రపతి ద్రౌపది మర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంతో గుకేష్ దేశం గర్వపడేలా చేశారని భవిష్యత్తులో ఎంతో కీర్తి ప్రతిష్టలు సాధించాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ చెస్ ప్రపంచంలో ఈ ఘనత ఒక మైలురాయిగా నిలుస్తుందని, భారత్కు ఎంతో గర్వకారణమని ఉపరాష్ట్రపతి జగదీర్ ధన్ కర్ అన్నారు. గుకేష్ అసమాన ప్రతిభా, కృషి పట్టుదలతోనే ఈ చారిత్రాత్మక విజయం సాధించారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ విజయం చరిత్ర సృష్టించడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేలా ప్రేరేపించిందని మోదీ పేర్కొన్నారు.

NSD

----------------------------

**MSME-WOMEN PARTICIPATION**

2020 జూలై 1 నుండి 2024 నవంబర్ 30 మధ్యకాలంలో Udyam నమోదు ప్రక్రియ పోర్టల్ URP, udhyam అసిస్టెంట్ platform లో ఇప్పటివరకు 2.21 కోట్ల మంది మహిళ యాజమాన్య సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నమోదు చేసుకున్నట్లు లోక్ సభ నిన్న తెలిపింది. దేశంలోని MSMEలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

NSD

------------------------

**SHUKLA MP-I**
**13.12.2024**

**REV. PM - PYAYAGRAJ**

Prime Minister Narendra Modi will today inaugurate multiple development projects worth **7,000 crore** rupees to bolster infrastructure in Prayagraj, ahead of Maha Kumbh Mela 2025. These projects include the construction of 10 new Road Over Bridges and flyovers, permanent ghats, and riverfront roads, all designed to enhance connectivity and ease of travel in and around Prayagraj. Mr Modi will also inaugurate projects aimed at preventing untreated sewage from flowing into the Ganga. These include systems for the interception, tapping, diversion, and treatment of minor drains that currently discharge into the river.

Prime Minister is scheduled to arrive in Prayagraj around 12:15 PM.

His visit will begin with a ceremonial pooja and darshan at the holy Sangam, the confluence of the Ganga, Yamuna, and Saraswati rivers. Mr Modi will then perform pooja at the historic Akshay Vata Vriksh, followed by visits to Hanuman Mandir and Saraswati Koop for further religious observances. He will also tour the Mahakumbh exhibition site, providing an opportunity to showcase preparations for the upcoming Kumbh Mela, which will be held from 13th January to 26 February, 2025.

**During his visit, Mr Modi will also launch 'Sahayak' chatbot, designed to assist visitors during the Mahakumbh. The chatbot, alongside other projects, is expected to make the event more organised and accessible while strengthening Prayagraj's identity as a cultural and spiritual hub.**

**Various Sources/0605**

**PKM EP-I 12.12.2024**

**DIVYA KALA MELA**

The 22nd Divya Kala Mela began today at the India Gate in New Delhi. The Department of Empowerment of Persons with Disabilities, under the Union Ministry of Social Justice and Empowerment is organizing the fair to showcase the talent, creativity and entrepreneurial spirit of the disabled artisans, entrepreneurs and artists. More than 100 artists are exhibiting their projects and skills in the fair.

In the inaugural session, Minister of Social Justice and Empowerment Minister Dr Virendra Kumar said that the government is committed to the empowerment of the Divyangjan. He also informed that Divya Kala Mela initiative has provided a unique platform for divyangjans for their economic empowerment. He said they are not only earning but also providing employment to others. Mr. Kumar expressed satisfaction that these Melas have generated sales worth over 14 crore rupees for the Divyang artisans and entrepreneurs. The Minister said that the government is also providing loans through various schemes which are empowering the Divyangjans.

**BYTE- VIRENDRA KUMAR (GNR MAIL)**

**<><>AMAN/2048**

**SJA NP-I**
**12.12.2024**

**MSME-WOMEN PARTICIPATION**

As many as 2.21 crore women-owned MSME have registered on Udyam Registration Portal (URP) and Udyam Assist

Platform (UAP) between July 1, 2020 and November 30, 2024 in the country, the Lok Sabha was informed Today.

Union Minister of State for Micro, Small and Medium Enterprises Shobha Karandlaje said in a written reply that the Government has taken a number of initiatives to increase the participation of women in MSMEs in the country. These include special drives for registration of women-owned MSMEs. The government also amended the Public Procurement Policy in 2018 to benefit women. The new policy makes it mandatory for Central Ministries/Departments/ and public sector undertaking to buy at least 3 per cent of their annual procurement from women entrepreneurs. To support Women Entrepreneurs under Credit Guarantee Scheme for Micro and Small Enterprises (MSEs), 10 per cent concession is given in annual Guarantee fees; 90 per cent Guarantee coverage is given to women-owned MSEs, as against the 75 per cent for other entrepreneurs, the minister said.

**SJA/IANS/2247 HRS**

**PKM EP-I**
**12.12.2024**

**GUKESH WISHES - PREZ VP PM**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have congratulated Dommaraju Gukesh for becoming the youngest player to win the World Chess Championship today. In a social media post, the President said that his victory shows the authority of India as a chess powerhouse. She said that Gukesh has made the whole country proud and wished him more glory in the future.

Vice President Jagdeep Dhankhar said, this extraordinary achievement marks a milestone in the world of chess and is a moment of immense pride for India. He also wished him continued success in all his

future endeavours.

Prime Minister Narendra Modi said, this historic achievement is a result of D Gukesh's unparalleled talent, hard work, and determination. The Prime Minister said that the triumph has not only etched his name in the annals of chess history but has also inspired millions of young minds to dream big and pursue excellence.

**SAKLEN/2026**

**SANJIO EP-II 12.12.2024**

**NEW CHESS WORLD CHAMPIONSHIP**

Indian Grandmaster Dommaraju Gukesh today became the youngest chess champion in the world. Gukesh made history as he clinched 18th World Chess Championship defeating Ding Liren of China in the 14th and the final match of the FIDE World Chess Championship in Singapore. With the endgame dragging out into the fifth hour, Ding made a blunder in the 55th move which cost him the match and the crown.

India's 18-year-old prodigy capped his meteoric rise scoring 7.5 points while defending champion Ding got 6.5 points in the championship. In total 14 matches, Gukesh won three while Ding succeeded in two, rest nine matches were drawn.

The Indian Grandmaster was visibly emotional after he shaked hands with his opponent Ding. Gukesh was seen crying. He said, it was the best moment of his life.

**<<<>>> SANJIO/ NET/ 2004**

**SHUKLA MP-I 13.12.2024**

**INDIA-UAE MEETING**

External Affairs Minister S Jaishankar and his UAE counterpart Sheikh Abdullah bin Zayed bin Sultan Al Nahyan will co-chair 15th India-UAE Joint Commission Meeting in New Delhi today.

The two leaders co-chaired the 4th India-UAE Strategic Dialogue in New Delhi yesterday. In a social media post, Dr Jaishankar said, the Strategic Dialogue is an effective platform that helps the leadership guidance into reality. He said, there was very productive exchange on promising domains and key interests.

UAE Deputy Prime Minister and Foreign Minister arrived in New Delhi on Wednesday night to take part in the 4th Strategic Dialogue and the 15th India-UAE Joint Commission Meeting.

Welcoming the UAE leader, Ministry of External Affairs spokesperson Randhir Jaiswal in a post on X said, the visit will further strengthen the multifaceted Comprehensive Strategic Partnership between India and UAE.

India and UAE have shared trade links through the centuries. In 2022-2023, UAE was the 4th biggest FDI investor for India. UAE has committed to invest 75 billion dollars in India's infrastructure sector over a period of time. The West Asian nation has over 3.5 million Indians and Emiratis are quite familiar and sensitive to Indian culture. Indian cinema, TV, and radio channels are easily available and have good viewership.

**Various Sources/CB/0508**

**SHUKLA MP-I 13.12.2024**

**CONGRESS - DELHI FIRST LIST**

Congress Party has released its first list of 21 candidates for the upcoming Delhi legislative Assembly Elections. The party has fielded its Delhi President Devender Yadav from Badli assembly constituency, Sandeep Dikshit from New Delhi assembly seat, Haroon Yusuf from Ballimaran seat, Ragini Nayak from Wazirpur, Abdul Rehman from Seelampur and Anil Bhardwaj from Sadar Bazar assembly constituency.

**CB/SAKLEN/0445**

**SHUKLA MP-I 13.12.2024**

**LOK SABHA - CONSTITUTION**

The Lok Sabha will begin a two-day debate today on the Constitution to mark the beginning of the 75th year of its adoption in the country. As per the listed agenda of the Lok Sabha, there will be a "Special discussion on the 75th anniversary of adoption of the Constitution of India". The discussions will begin after the Question Hour.

Defence Minister Rajnath Singh will initiate the debate on the Constitution in the Lok Sabha. Prime Minister Narendra Modi is expected to reply to the two-day debate on the Constitution in the Lok Sabha

tomorrow.

Ahead of the two-day debate, Prime Minister Modi held a strategy meet, which was attended by Rajnath Singh, Amit Shah and BJP president JP Nadda, among others. Mr Shah earlier held a meeting with senior BJP ministers, including Mr Nadda, Commerce Minister Piyush Goyal and Parliamentary Affairs Minister Kiren Rijiju, at his office in Parliament.

The Rajya Sabha will hold the debate on the Constitution on December 16 and 17, and Prime Minister Modi is expected to reply to it on Tuesday in the upper house. The debate on the Constitution has been the key demand of the opposition for the Winter Session of Parliament.

According to the agreement with the Opposition, the BJP-led NDA government had agreed to a debate on the Constitution on December 13 and 14 in the Lok Sabha and on December 16 and 17 in the Rajya Sabha.

On November 26, 1949, the Indian Constituent Assembly formally adopted the Constitution, which came into effect on January 26, 1950, establishing India as a sovereign, democratic republic.

In 2015, Modi government formally declared November 26 as Constitution Day (Samvidhan Divas) to honour the adoption of the Indian Constitution in 1949.

**Various Sources/0535**

**SJA:MS NP-I 12.12.2024**

**SMART INDIA HACKATHON**

5 teams from IIT Kharagpur won the software edition of Smart India Hackathon held all over India. Union Minister of State for Education Dr. Sukanta Majumder announced the names of the winners today through virtual medium. One lakh rupees of prize money was handed over to each of them. 17 teams from all over India were selected as winners.

Today was the second day of the Grand Finale Software Edition of 'Smart India Hackathon-2024'. A total of 35 teams took part in this event. In this 36-hour long competition, the contestants have found solutions to the problems given to their respective teams. Through deep dedication and attention of the participants, the idea of solving various problems in

daily life has emerged.

Rinku Banerjee, Deputy Director, IIT Kharagpur, said that the solutions found through this 'Smart India Hackathon' will help in sustainable development.

**<><><>S. MANDAL/KOLKATA/MAIL/2300 HRS**